**పత్రికా ప్రకటన** తేది.27-01-2017.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 10 సం॥ జైలు శిక్ష మరియు రూ. 6లక్షల యాభై వేల రూపాయల జరిమానా.

నున్న పోలీస్ స్టేషన్ పరిధిలోని వాంబేకాలనికి చెందిన ఒక మైనర్ బాలికను వారి కుటుంబానికి సన్నిహితుడైన ముద్దాయి కలకోటి సుబ్బారెడ్డి (32) 2012వ సంవత్సరంలో ఇంటిలో బాలిక ఒంటరిగా ఉండటాన్ని గమనించి ఆమెను కూల్ డ్రింక్‌లో నిద్రమాత్రలు వేసి అత్యాచారం చేసినట్లు నున్న పోలీస్ స్టేషన్‌లో కేసుగా నమోదు చేయడం జరిగింది.

విచారణలో ముద్దాయి అయిన కలకోటి సుబ్బారెడ్డి (32) ఇంటిలో మైనర్ బాలిక ఒంటరిగా ఉండటాన్ని గమనించి బాలిక త్రాగే కూల్‌డ్రింక్‌లో మత్తుమందు కలిపి త్రాగించి తరువాత బాలిక స్పృహలో లేని సమయంలో అత్యాచారం చేసినట్లు తేలింది. విచారణ అనతరం పోలీసులు ముద్దాయిని అదుపులోనికి తీసుకుని అరెస్టు చేసి కోర్టుకు పెట్టడం జరిగింది.

సదరు మైనర్ బాలిక 2013వ సంవత్సరంలో ఒక బాలిక జన్మించింది. ఆ బిడ్డ మరియు ముద్దాయి రక్త నమూనాలను డి.యన్.ఏ.పరిక్షలకు పంపగా ముద్ధాయే ఆ బిడ్డకు తండ్రి అని తేలింది.

ఈ నేపథ్యంలో మైనర్ బాలిక ఇచ్చిన ఫిర్యాదుపై ఎ.సి.బి కోర్టు వారు ఈ కేసులో 12 మంది సాక్షులను విచారించి ఈ రోజున ది.27.01.2017న నిందితుడు కలకోటి సుబ్బారెడ్డి (32) 10 సం॥లు ఏకకాలంలో జైలు శిక్ష విధించడంతో పాటు రూ.6 లక్షల 50 వేల రుపాయలు జరిమానా విధించడం జరిగింది. ఈ జరిమానాలో బాధితురాలికి పరిహారం క్రింద రూ.3 లక్షలు, బాధితురాలికి పుట్టిన పాపకు 2 లక్షల 75 వేలరుపాయలు మరియు కోర్టు ఖర్చుల క్రింద ఇవ్వవల్సిందిగా అదికూడా 25.02.2017లోపు ముద్దాయి జరిమానా కట్టాల్సిందిగా లేని పక్షంలో ది.25.03.2017న ముద్దాయి ఆస్థులను వేలం వేసి కట్టవల్సిందిగా తీర్పు ఇవ్వడం జరిగింది.

-- xx --